# ఉపాధ్యాయ మిత్రులకు విన్నపం

## (ప్రాధమిక పాఠశాలలు)

'ఎంత సాంకేతిక అభివృద్ధి జరిగినా విద్యా వ్యవస్థలో ఉపాధ్యాయుడే కీలకం'. సహజ అభ్యసన వాతావరణాన్ని కల్పించడానికి, పిల్లలు రోజు బడికి వచ్చేందుకు, బడి అంటే ఉత్సాహం, ఆకర్షణ ఏర్పడటానికి మీరు చేసే అనేక ప్రయత్నాలకు ఈ పోటీలు తోడ్పడతాయని మా నమ్మకం. పోటీలలోని ప్రతి అంశానికి సంబంధించి విద్యార్ధులలో మీరు కలిగించే అవగాహన, ప్రేరణలే ఈ కార్యక్రమ విజయానికి పునాది. పోటీలకు ముందు పది రోజులు పిల్లలు వాటి కోసం ఎంత బాగా సిద్ధమయ్యారనేదే 'క్రియ' యొక్క నిజమైన విజయం.

ఉదయం పాఠశాల అసెంబ్లీతో 'పిల్లల పండుగ' కార్యక్రమం మొదలవుతుంది. ప్రతి తరగతికి జడ్జీలుగా మీచే ఆహ్వానింపబడిన ఇతర పాఠశాలల ఉపాధ్యాయులు, మిత్రులు లేదా క్రియ వాలంటీర్లు వ్యవహరిస్తారు. పాఠశాల ఉపాధ్యాయులు వారి వారి తరగతులలో పిల్లలు క్రమశిక్షణతో ఉండేట్లు చూస్తూ అవసరం మేరకు జడ్జీలకు సహకరించవలెను. 4, 5 తరగతులలో వ్రాత పరీక్ష అయిన తరువాత తదుపరి పేపర్లను కరక్షన్ చేయుటలో సహకరించవలెను. సాంస్కృతిక అంశములు మినహా మిగిలిన పోటీలన్నీ ఉదయం పూట పూర్తవుతాయి. సాంస్కృతిక అంశములు మధ్యాహ్న భోజనం తదుపరి వరండాలో గాని పెద్ద గదిలో గాని అన్ని తరగతుల పిల్లలు చూసేందుకు వీలుగా నిర్వహించుట జరుగును. వేదికపై ప్రదర్శించు ఏ అంశమందయినా కొద్దిపాటి అసభ్యత అనిపించినా ఆ అంశము ఆపివేయబడును. ఇదే వేదికపై బహుమతులు ఇవ్వడం జరుగుతుంది. బహుమతులు ఇచ్చేందుకు ఎవరైనా అతిధులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆహ్వానించవచ్చు. సాంస్కృతిక కార్యక్రమం మరియు బహుమతి ప్రధానం చూచుటకు విద్యార్ధుల తల్లితండ్రులను కూడా ఆహ్వానించవచ్చు. అవకాశం ఉన్నచో ఈ కార్యక్రమం కొరకు మైకు ఏర్పాటు చేసుకొనిన ఉపయోగకరంగా ఉంటుంది.

**బహుమతులు :**

**సాంస్కృతిక అంశములకు మినహా మిగిలిన అన్నింటికి తరగతి వారి ప్రతి అంశమునందు మొదటి, రెండవ బహుమతులు ఉంటాయి. ఏవేని అంశములలో ఎక్కువమంది విద్యార్థులు మంచి ప్రమాణాలను ప్రదర్శించినప్పుడు ప్రోత్సాహ బహుమతులు కూడా ఇవ్వబడును. ప్రతి తరగతి నుండి ప్రతి అంశంలో అందరు విద్యార్థులు పాల్గొనేటట్లు చూడాలి. సాంస్కృతిక అంశములలో అన్ని తరగతులను ఒకే గ్రూపుగా భావించి, వ్యక్తిగత మరియు గ్రూపు ప్రదర్శనలలో చక్కటి ప్రదర్శనలకు బహుమతులు ఇవ్వబడును.**

**కొన్ని పాఠశాలలో మేము గమనించిన దాన్ని బట్టి సి, డి, గ్రేడ్ విద్యార్థులు ఆటలు, పాటలు, చిత్రలేఖనం వంటి అంశాలలోనే కాకుండా సైన్స్ ప్రయోగాలు, కథలు చెప్పడం, ప్రాజెక్టు పని మొదలగు అంశాలలో కూడా చక్కటి ప్రదర్శన చూపగలరు. కావున సి, డి గ్రేడ్ విద్యార్థులు ఎక్కువమంది ఎక్కువ అంశాలలో పాల్గొనేటట్లు ప్రోత్సహించాలి.**

**ఈ కార్యక్రమం పిల్లలపై భారాన్ని పెంచేది కాకుండా, స్వేచ్ఛా వాతావరణంలో పిల్లల పండుగలా జరగాలని ఆకాంక్షిస్తూ...**

**ఇతర వివములకు : ఎస్.ఎస్.ఆర్. జగన్నాధరావు, కార్యదర్శి, క్రియ – 98853 53033**